క్లుప్తంగా

ప్రతీ దరఖాస్తును ఆన్‌లైన్ చేయాలి



దరఖాస్తు స్వీకరిస్తున్న ఆర్డీవో

రామగిరి: ప్రజాపాలనలో స్వీకరించిన ప్రతీ దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆర్డీవో హనుమానాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాజాపూర్ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించి దరఖాస్తులు స్వీకరించారు. ప్రతీ ఒక్క దరఖాస్తుకు రశీదు పొందాలని ప్రజలకు సూచించారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు. డీఎల్‌పీవో రాంబాబు, ఎంపీపీ ఆరెల్లి దేవక్క, ఎంపీడీవో రమేశ్, డిప్యూటీ తహసీల్దార్ రాకేశ్‌రెడ్డి, ఏఈవో అరవింద్, ఏపీఎం స్వరూపరాణి పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



శరణ్యను సన్మానిస్తున్న మహిళలు

రామగిరి: మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు అందుకున్న ప్రకృతి వైద్య నిపుణురాలు డా.శరణ్యను శుక్రవారం సెంటినరీకాలనీ టీటూకి క్వార్టర్లకు చెందిన మహిళలు సన్మానించారు. తమ తోటి మిత్రురాలు అవార్డు అందుకోవడం సంతోషకరమని, భవిష్యత్‌లో మరెన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షిస్తూ సన్మానించారు.

సమ్మక్క జాతర ఏర్పాట్లపై సమావేశం

జూలపల్లి: మండలంలోని అబ్బాపూర్ పోచమ్మ గుట్టపై వెలసిన సమ్మక్క–సారలమ్మ జాతర నిర్వహణపై కమిటీ సమావేశం శుక్రవారం యాదవ కమ్యూనిటీ హాలులో జరిగింది. కమిటీ అధ్యక్షుడు పసునూటి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఫిబ్రవరి 21, 22, 23, 24వ తేదీల్లో జాతర ఏర్పాట్లపై చర్చించారు. జాతర గ్రౌండ్‌లో అభివృద్ధి పనుల నిర్వహణ, విద్యుదీకరణ, తాగునీరు, వసతులపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ జాతరలో భక్తులకు వసతులు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో సభ్యులు మాజీ సర్పంచ్ బొడిగె లక్ష్మీనారాయణ, గాండ్ల చంద్రయ్య, గొడిసెల ధర్మయ్య, జంగిలి లచ్చయ్య, మల్లయ్య, కత్తెర్ల వెంకటి, రాజేశం, పసునూటి రాజయ్య, గాండ్ల మోహన్ పాల్గొన్నారు.

ఉపాధి పనుల రికార్డులు పరిశీలన



రికార్డులను పరిశీలిస్తున్న సిబ్బంది

ఓదెల: మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి పనులను శుక్రవారం సిబ్బంది పరిశీలించారు. 2022–23కు చెందిన ఉపాధి పనుల ఆడిట్ వివరాల కోసం చేసిన పనుల వివరాలు నమోదు చేసిన రికార్డులను పరిశీలించారు. ఉపాధిహామీ పథకం టీఏ జనార్దన్ ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్లు గతంలో చేసిన రికార్డుల వారిగా పనులను పరిశీలించారు.

ఘనంగా మహాకలశ శోభాయాత్ర



శోభాయాత్రలో భక్తులు

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ లూర్దునగర్ సెంటర్ నుంచి గౌతమినగర్ హనుమాన్ ఆలయం వరకు శుక్రవారం శ్రీరామునిరథం మహాకలశ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. హనుమాన్ ఆలయంలో వేద పండితులు రాపల్లి మురళీధర శర్మ కలశపూజ నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. సోమారపు లావణ్య మాట్లాడుతూ అయోధ్య రాముని అక్షింతలు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారు ఇంటింటా పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. విశ్వహిందూ పరిషత్ సభ్యులు ఈసంపల్లి వెంకన్న, వేపూరి రాములుగౌడ్, గోటికారి శ్రీనివాస్, సత్యనారాయణ, కేవీ రావ్, అజయ్, శివరాం, సతీశ్, రామ్‌మోహన్, అన్వేష్, రాజేందర్, రాజ్‌కుమార్, శ్రవణ్, శివ, సుదీర్, సంపత్ పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల నమోదు ప్రారంభం

- బల్దియాలో పనిచేస్తున్న 25 మంది ఆపరేటర్లు
- డాటా ఎంట్రీపై ప్రత్యేక శిక్షణ
- మరో 40 మంది ఆపరేటర్ల నియామకానికి యోచన



ఎంట్రీ నమోదు తీరు పరిశీలిస్తున్న కార్పొరేషన్ కమిషనర్ నాగేశ్వర్

కోల్‌సిటీ: ప్రజాపాలనలో భాగంగా స్వీకరించిన దరఖాస్తుల వివరాలను రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం నుంచి ప్రత్యేక వెబ్‌సైట్‌లో నమోదు చేసే ప్రక్రియ ప్రారంభించారు. కార్యాలయంలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 25మంది కంప్యూటర్ ఆపరేటర్లను గుర్తించిన అధికారులు.. జిల్లా కేంద్రంలో వారందరికీ వివరాలు నమోదు చేసే విధానంపై శిక్షణ ఇప్పించారు. శిక్షణ పొందిన వారిలో 20మందికి లాగిన్ ఐడీ ఇచ్చారు. మరో ఐదుగురికి రావాల్సి ఉంది. వివరాలు నమోదు చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు దరఖాస్తుదారు ఆధార్ నంబర్, తెల్లరేషన్ కార్డులను ప్రామాణికంగా తీసుకుంటున్నారు. వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేయడంతోనే దరఖాస్తుదారుకు అప్లికేషన్ సక్సెస్ అయినట్లుగా మెసేజ్ రావడంతోపాటు రిఫరెన్స్ నంబర్ కూడా వస్తుంది.

డాటా ఎంట్రీకి 65 ఆపరేటర్లు..

నగరపాలక సంస్థకు అభయహస్తం అప్లికేషన్లు భారీగా వస్తున్నాయి. శుక్రవారంతో డివిజన్లలో వార్డు సభలు పూర్తికాగా శనివారంతో బల్దియా కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణకు గడువు ముగియనుంది. కాగా, భారీగా అప్లికేషన్లు రావడంతో 65 మంది కంప్యూటర్ ఆపరేటర్లతో డాటా ఎంట్రీ చేపట్టాలని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం బల్దియా కార్యాలయంలో పనిచేస్తున్న 25 మందితో వివరాలు నమోదు చేయిస్తున్నారు. మరో 40 మంది కంప్యూటర్ ఆపరేటర్లను నియమిస్తామని కార్పొరేషన్ కమిషనర్ నాగేశ్వర్ తెలిపారు.

పర్యవేక్షిస్తున్న అధికారులు..

అప్లికేషన్ల డాటా ఎంట్రీ తీరు డేటా ఎంట్రీ స్పెషల్ ఆఫీసర్ అశోక్‌కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నాగేశ్వర్ పర్యవేక్షించారు. ఈనెల 17లోగా ఆన్‌లైన్‌లో అప్లికేషన్ల వివరాలను నమోదు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. కాగా, బల్దియాలో 50వేలకు పైగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

రైతులతో సింగరేణి ఉదాసీనంగా వ్యవహరించాలి



ఫెన్సింగ్‌ను తొలగిస్తున్న ఎమ్మెల్యే ఠాకూర్

రామగుండం: నిర్వాసిత రైతుల ప్రయోజనాలు కాపాడడమే తన ప్రథమ కర్తవ్యమని, సింగరేణి యాజమాన్యం నిర్వాసిత రైతులతో ఉదాసీనంగా వ్యవహరించాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌ఠాకూర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం సింగరేణి ప్రభావిత గ్రామమైన పాములపేటలో సింగరేణి యాజమాన్యం తన భూములకు ఏర్పాటు చేస్తున్న కంచెను స్వయంగా ఎమ్మెల్యే ట్రాక్టర్‌తో తొలగించారు. మేడిపల్లి–లింగాపూర్ ఓపెన్‌కాస్టు కోసం లింగాపూర్, పాములపేట గ్రామాల రైతులు తమ విలువైన భూములను త్యాగం చేశారని, ఆ సమయంలో ఇంటికో ఉద్యోగం, పునరావాస ప్యాకేజీ అమలు చేస్తామని చెప్పి ఎన్నో హామీలు ఇచ్చినా.. పరిహారాలు చెల్లించకపోవడం బాధాకరమన్నారు. సింగరేణి ఫెన్సింగ్ తొలగింపుపై యాజమాన్యం తనపై కేసులు నమోదు చేస్తే ఎలాంటి అభ్యంతరం లేదని, నిర్వాసిత రైతులపై అక్రమ కేసులు పెడితే మాత్రం ఉద్యమ కార్యాచరణ చేపడతామని పేర్కొన్నారు. కాగా ఎమ్మెల్యే ఫెన్సింగ్ తొలగించడంపై నిర్వాసిత రైతుల్లో సర్వత్రా హర్షం వ్యక్తమైంది. కాంగ్రెస్ ప్రతినిధులు ఈదునూరి హరిప్రసాద్, సాదు రమేశ్, బొద్దుల శంకర్, శ్రీనివాస్, సింగం కిరణ్‌కుమార్‌గౌడ్ ఉన్నారు.

లారీ యాజమానుల సంక్షేమానికి కృషి

గోదావరిఖని: లారీ యాజమానుల సంక్షేమానికి కృషి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం రామగుండం ఏరియా లారీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. ఎమ్మెల్యేను గౌరవ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు సంతోష్‌రావు, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి బాబురావు, నరసింహారెడ్డి, పాల్గొన్నారు.

అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ

ఫెర్టిలైజర్‌సిటీ: అభయహస్తం దరఖాస్తులు స్వీకరించేందుకు శుక్రవారం రామగుండం కార్పొరేషన్ 38వ డివిజన్ సంజయ్ గాంధీనగర్‌లో ఏర్పాటుచేసిన దరఖాస్తు స్వీకరణలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కన్ సింగ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం..

రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్‌లో శుక్రవారం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌కు అభినందన సభ ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ నాయకుడు రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సన్మానించారు.

ఆరు గ్యారంటీల అమలుకే ప్రాధాన్యం



పెద్దపల్లిరూరల్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లిరూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీ మేరకు ఆరుగ్యారంటీలను అమలు చేసేందుకే ప్రజాపాలన కార్యాచరణ చేపట్టామని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వల, పెద్దబొంకూర్, రాంపల్లి గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన గ్రామసభల్లో పాల్గొన్నారు. ఎంపీడీవో రాజు, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీవో సుదర్శన్, సర్పంచులు రమేశ్, శ్రీలేఖ, వసంత, నాయకులు వెంకటేశం, సంతోష్, రమేశ్, సుధాకర్‌రెడ్డి, తిరుపతి, సంపత్‌రావు, రమేశ్, కనకయ్య, సతీశ్, రవి ఉన్నారు.

సాగునీరు అందించడమే లక్ష్యం

కాల్వశ్రీరాంపూర్: ఎస్సారెస్పీ డి–83, డి–86, వాటి ఉపకాలువల మరమ్మతు పనులను శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పరిశీలించారు. యాసంగి వరినాట్లు ముమ్మరంగా వేస్తున్న తరుణంలో చివరి ఆయకట్టు రైతాంగానికి సాగునీరు అందించడమే లక్ష్యంగా కాలువల్లో పేరుకుపోయిన సిల్టు తొలగించడంతోపాటు శిథిలమైన కాలువల మరమ్మతు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. హుస్సేన్ మియా వాగులో నీటిని విడుదల చేయాలని రైతులు కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్లుగా కాలువల్లో పూడిక పెరిగిందని, చివరి ఆయట్టు ప్రాంతాల్లో రైతులు సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొన్నారని, జాఫర్‌ఖాన్‌పేట, ఇదులాపూర్, రాతుపల్లి రైతులు పంటలు ఎండిపోయి నష్టాలపాలయ్యారన్నారు. మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ నేతృత్వంలో పొక్లెయిన్‌తో కాలువల్లో పూడికతీత పనులు, మరమ్మతు పనులు చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు. ఇరిగేషన్ డీఈ రవి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సదయ్య, నాయకులు సజ్జు, మునీర్, కలీమొద్దీన్, శ్రీనివాస్, సతీశ్, హరీశ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

సుల్తానాబాద్: అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని పూసాల 13, 14వ వార్డుల్లో అభయహస్తం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పట్టణంలో అర్హులందరూ దరఖాస్తు చేసుకొనేలా అధికారులు, కౌన్సిలర్ చొరవ తీసుకోవాలన్నారు. కమిషనర్ మల్లికార్జున్, ప్రత్యేక అధికారి భాస్కర్ నాయక్, కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు అబ్బయ్యగౌడ్, తిరుపతి, మహేందర్, అన్నయ్యగౌడ్, ప్రకాశ్‌రావు, గణేశ్, రాజయ్య, రాజయ్య, రాజు, వినయ్, బుర్ర శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ హామీలను అమలు చేస్తాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్

జూలపల్లి: ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. మండలంలోని అబ్బాపూర్‌లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసి సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌పై అభిమానంతో గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయమని, ఇచ్చిన వాగ్దానాలు తప్పక ఇస్తామన్నారు.

స్వాగతం పలికిన నాయకులు..

ఎమ్మెల్యేగా విజయం సాధించి మొదటిసారి గ్రామానికి వచ్చిన విప్ లక్ష్మన్‌కుమార్‌కు కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. సర్పంచ్ ఈర్ల మల్లేశం, ఎంపీపీ రమాదేవి, మండల ప్రత్యేకాధికారి రంగారెడ్డి, ఎంపీడీవో వేణుగోపాలరావు, తహసీల్దారు బషీరొద్దీన్, ఎంపీటీసీ వెంకటేశం, ఉపసర్పంచ్, రాజవ్వ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్, అడిచెర్ల రాజేశం, గన్ను కిష్టారెడ్డి, కొమ్ము రాజేశం ఉన్నారు.

అల్ఫోర్స్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు



అల్ఫోర్స్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు

సుల్తానాబాద్: సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే పిల్లలకు పండుగల ప్రాముఖ్యత తెలుస్తుందన్నారు. సంక్రాంతి పండుగ వచ్చిందంటే గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటా ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. విద్యార్థులు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య రాముని అక్షింతలు



కోల్‌సిటీ: అక్షింతలతో శోభాయాత్ర



పాలకుర్తి: బసంత్‌నగర్‌లో ఊరేగింపు

కోల్‌సిటీ: గోదావరిఖనిలోని చంద్రబాబు కాలనీలో శుక్రవారం ఇంటింటికీ శ్రీరాముని అక్షింతలను పంపిణీ చేశారు. 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత, రాజు ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ద్వారా వచ్చిన శ్రీరాముడి అక్షింతలను పంపిణీ చేశారు.

ఓదెల: మండలంలోని కొలనూర్, ఓదెల, పొత్కపల్లి, కనగర్తి, గుంపుల గ్రామాల్లో అయోధ్య అక్షింతలు ఇంటింటా అందజేశారు.

పెద్దపల్లిరూరల్: మండలంలోని మారేడుగొండలో శుక్రవారం ఇంటింటా ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అయోధ్యరామాలయ అక్షింతలు పంపిణీ చేశారు.

పాలకుర్తి: మండలంలోని బసంత్‌నగర్‌లో శ్రీరాముని జన్మభూమి అయోధ్య నుంచి వచ్చిన అక్షింతల ఊరేగింపు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈసాలతక్కళ్లపల్లి రామాలయం నుంచి అక్షింతలు తీసుకొచ్చి బసంత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా నృత్యాలు చేస్తూ డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపు నిర్వహించారు.

కాల్వశ్రీరాంపూర్: అయోధ్య రామాలయం అక్షింతలు, చిత్రపటాలను భక్తులు శుక్రవారం ఇంటింటా పంపిణీ చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో, మండల కేంద్రంలో, ఇదులాపూర్‌లో, మీర్జంపేటలో, మల్యాలలో, పెగడపల్లిలో, వెన్నంపల్లిలో, మంగపేటలో, జాఫర్‌ఖాన్‌పేటలో, కూనారంలో ఇంటింటికీ అక్షింతలు పంపిణీ చేశారు.

ఎలిగేడు: అయోధ్యలోని శ్రీరామచంద్రమూర్తి స్వామివారి అక్షింతలను బుధవారం మండల కేంద్రంలో ఇంటింటా పంపిణీ చేశారు. ధూళికట్టలో సీతారామచంద్రస్వామి విగ్రహాలతో ఊరేగించారు.

'బిడ్డా మా ఇంటికి వస్తూ పోతుండాలి'

- ఎమ్మెల్యేను ఆశీర్వదించిన హర్కర వేణుగోపాల్ తల్లి మైథిలిబాయి



మైథిలిబాయిని ఆత్మీయ ఆలింగనం చేసుకుంటున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

రామగుండం: 'మంచిగున్నరా నాన్న.. మా ఇంటికి వస్తూ పోతుండాలి బిడ్డా.. అమ్మను మరువకు' అంటూ టీపీసీసీ ఉపాధ్యక్షుడు, ప్రొటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాల్‌రావు మాతృమూర్తి హర్కర మైథిలిబాయి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్‌ను ఆత్మీయంగా పలకరించారు. శుక్రవారం పాములపేటలో ఓ కార్యక్రమానికి వెళ్లి వచ్చే క్రమంలో ఎమ్మెల్యే అబాది రామగుండంలోని హర్కర స్వగృహానికి చేరుకోవడంతో 'బిడ్డా బాగున్నవారా' అంటూ ఇంట్లోకి ఆహ్వానిస్తూ సంతోషం వ్యక్తం చేసింది. కుటుంబసభ్యుల యోగక్షేమాలపై పరస్పరం మాట్లాడుకున్నారు.

రిటైర్డ్ కార్మికులకు బెనిఫిట్స్ చెల్లించాలి

గోదావరిఖని: సింగరేణి రిటైర్డ్ కార్మికులకు లాభాల వాటా, దీపావళి బోనస్, వేజ్‌బోర్డ్ ఎరియర్స్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ డిమాండ్ చేశారు. బకాయిల కోసం కార్మికులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వచ్చే సీఎంపీఎఫ్ సొమ్ము కుటుంబ అవసరాలకే సరిపోతోందన్నారు. మిగతా ఖర్చుల కోసం కార్మిక కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. మూడు నెలలు గడిచినా లాభాల వాటా, దీపావళి బోనస్, వేజ్‌బోర్డ్ ఎరియర్స్ చెల్లించకపోవడం విచారకరమన్నారు. మూడు దశాబ్దాలపాటు పనిచేసి సంస్థ ప్రగతిలో పాలుపంచుకున్న రిటైర్డ్ కార్మికులను విస్మరించడం తగదన్నారు. ఈవిషయంలో సంస్థ సీఅండ్‌ఎండీ జోక్యం చేసుకోవాలనిలాయన కోరారు.

జీడీకే–5 ఓసీపీలో వ్యాధి నిర్ధారణ శిబిరం



పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

గోదావరిఖని: జీడీకే–5 ఓసీపీలో శుక్రవారం వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ప్రాజెక్టు అధికారి చంద్రశేఖర్, ఏరియా ఆస్పత్రి ఏసీఎంవో కిరణ్‌రాజ్ ముఖ్య అతిథులుగా హాజరై శిబిరం ప్రారంభించారు. కార్యక్రమంలో గని మేనేజర్ రామస్వామి, కాలరీ మేనేజర్ అనిల్‌గబాలే, ఏఐటీయూసీ నాయకుడు చందా తిరుపతి, ఏరియా హెల్త్ ఆఫీసర్ సుమన్, సీనియర్ మెడికల్ ఆఫీసర్ ప్రశాంత్, నర్సింగ్ స్టాఫ్, వార్డ్ అసిస్టెంట్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రజాపాలన



కోల్‌సిటీ: అవగాహన కల్పిస్తున్న కమిషనర్



ఓదెల: భారీగా వచ్చిన దరఖాస్తుదారులు

జ్యోతినగర్: కార్పొరేషన్ 4వ డివిజన్‌లో నిర్వహించిన అభయహస్తం–ప్రజాపాలన కార్యక్రమంలో మేయర్ అనిల్‌కుమార్ దరఖాస్తులు స్వీకరించారు. డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు పాల్గొన్నారు.

ఎలిగేడు: మండలంలోని ర్యాకల్‌దేవుపల్లి, నర్సాపూర్ గ్రామాల్లో శుక్రవారం అధికారులు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు.

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్, మచ్చుపేటలో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమం జరిగింది. అడవిశ్రీరాంపూర్‌లో 1514, మచ్చుపేటలో 691 దరఖాస్తులు వచ్చాయి.

ముగిసిన ప్రజాపాలన వార్డుసభలు

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థలో శుక్రవారంతో ప్రజాపాలన అభయహస్తం వార్డు సభలు ముగిశాయి. వార్డుసభల్లో దరఖాస్తులు సమర్పించలేకపోయిన వారి నుంచి నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం స్వీకరించడానికి చివరి గడువు విధించారు. శుక్రవారం 4, 38, 49, 50వ డివిజన్‌లో వార్డుసభలు నిర్వహించారు. పలు డివిజన్లలో జరిగిన వార్డు సభలకు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఓదెల: ఓదెలలో ప్రజాపాలన గ్రామసభలో జనజాతర సమూహం ఏర్పాటైంది. శుక్రవారం మండలంలోని ఓదెల, జీలకుంట, ఉప్పరపల్లె గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు జరిగాయి. సిబ్బంది రాత్రివరకు దరఖాస్తులు తీసుకున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జీఎం శ్రీనివాస్

గోదావరిఖని: ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ న్యూఇయర్ క్యాలెండర్‌ను ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు జనగామ నర్సయ్య, పులి మోహన్, ఓదెలు, లింగమూర్తి, రాంచందర్, ఉమేందర్ పాల్గొన్నారు.

అభినందన సభ విజయవంతం చేయండి

రామగిరి: కాంగ్రెస్ తెలంగాణ ఉద్యకారులకు సముచిత స్థానం కల్పించడంపై హర్షం వ్యక్తం చేస్తూ 7వ తేదీన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో చేపట్టిన అభినందన సభను విజయవంతం చేయాలని ఫోరం సభ్యులు తెలిపారు. శుక్రవారం సెంటినరీకాలనీ అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు 17 పార్లమెంట్ స్థానాల్లో అభినందన సభలు ఏర్పాటు చేస్తున్నారని, అందులో భాగంగా 7న పెద్దపల్లి జిల్లా శాసనసభ్యులకు జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన అభినందన సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఉద్యమకారుల ఫోరం పార్లమెంట్ అధ్యక్షుడు బత్తుల శంకర్, రాష్ట్ర వైస్ చైర్మన్ నూనె రాజేశం, రాష్ట్ర నాయకులు కళాధర్‌రెడ్డి, మంథని డివిజన్ నాయకులు గోగుల రాజిరెడ్డి, బూరుగు శంకర్‌గౌడ్, చందుపట్ల ప్రతాప్‌రెడ్డి, ఎస్ఎస్ చారి, సముద్రాల తిరుపతి, సారయ్య పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రారంభం



దరఖాస్తులు నమోదు చేస్తున్న సిబ్బంది

ఓదెల: ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. జిల్లాలో 14 మండలాల్లో ఈనెల 2 నుంచి 6వరకు జరిగిన ప్రజాపాలన ఆరుగ్యారంటీ పథకాల దరఖాస్తులను నేరుగా ఆన్‌లైన్ చేయాలని జిల్లా అధికారులు మండల పరిషత్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో పనులు వేగవంతం అయ్యాయి.

సంక్షిప్త వార్తలు

అక్రమ నిర్మాణాల అడ్డగింత

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం ఫెర్టిలైజర్స్ కెమికల్ లిమిటెడ్ కర్మాగారం పరిధిలోని శాంతినగర్ యాష్ పాండ్ ఖాళీ స్థలంలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను ఆర్‌ఎఫ్‌సీఎల్ సెక్యూరిటీ అధికారులు శుక్రవారం అడ్డుకున్నారు. అధికారులు మాట్లాడుతూ గతంలో ఆర్‌ఎఫ్‌సీఎల్ స్థానంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించామన్నారు. సంస్థ భూములను కబ్జా చేసి నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

8 నుంచి ఓపీఎస్ సాధన దీక్ష

రామగుండం: ఈ నెల 8 నుంచి 11వ తేదీ వరకు రామగుండం రైల్వేస్టేషన్ ప్రాంగణంలో ఎస్‌సీఆర్ఈఎస్ ఆధ్వర్యంలో పాత పెన్షన్ విధానం అమలుపై 4రోజులు రిలే దీక్షలు చేపట్టనున్నట్లు రామగుండం బ్రాంచి సంఘ్ ప్రతినిధి అజ్మీరా వీరన్న నాయక్ తెలిపారు. శుక్రవారం పలు విషయాలు వెల్లడించారు. సంఘాలకతీతంగా కేంద్ర ఉద్యోగులు హాజరై సంఘీభావం ప్రకటించాలని కోరారు.

పథకాలను సద్వినియోగం చేసుకోండి

ధర్మారం: కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి కోరారు. నర్సింగపూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నోడల్ అధికారి శ్యాంకుమార్, ఎంఎల్‌హెచ్‌పీ శ్రీలత, ఏఎన్ఎం సుజాత, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికి తీయాలి

కాల్వశ్రీరాంపూర్: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలని నోడల్ అధికారి మహేశ్ సూచించారు. స్థానిక ఎమ్మార్సీ భవన్‌లో శుక్రవారం ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ సొసైటీ ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులు సునీత, శైలజ, అనితను సన్మానించారు.